సీసీ కెమెరాలతో నేరాల నివారణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజాల్, నవంబర్ 21: నేరాల నివారణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడ శ్రీగణేశ్ శ్రీనివాస రంగాపురం కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ నేరాల నివారణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీలోనూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ వాసులు ముందుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అయిలయ్య, కౌన్సిలర్లు మంగమ్మ, ఉదయశ్రీ, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 21 : మనుషుల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఇబ్రహీంపట్నం ఎంఈవో హీర్యానాయక్ అన్నారు. గురువారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాలలో మనుషుల అక్రమ రవాణా నిర్మూళనపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతోమంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య అని అన్నారు. దీనికి పేద, మధ్యతరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువగా గురి అవుతున్నారు. ఉద్యోగం, ప్రేమపెళ్లి పేరుతో మోసంచేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ముఖ్యంగా యుక్త వయస్సు బాలికలు ఎక్కువ మొత్తంలో మోసపోతున్నారు. కాబట్టి వారితో ఎక్కువ సమయం గడిపే ఉపాధ్యాయులు వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, అబ్బాయిలు డ్రగ్స్ భారీనపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పిల్లల ప్రవర్తనను గమనించి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని, తల్లిదండ్రులను పిలిచి మాట్లాడాలని సూచించారు. సైబర్ ట్రాఫికింగ్, వివరిస్తూ ప్రతి పాఠశాలలో విద్యార్థి జాగృతి సంఘాలను ఏర్పాటుచేసి, వారి ద్వారా అక్రమ రవాణా సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలని మరియు ప్రతి ఒక్కరూ ఈ విషయాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు 1098(చైల్డ్ హెల్ప్‌లైన్), 100(పోలీసు), 1930(సైబర్ ట్రాఫికింగ్), 181(మహిళా హెల్ప్‌లైన్) గురించి లఘుచిత్రాలను ప్రదర్శించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ అంబర్‌సింగ్, మితాలిరాజ్, ఇబ్రహీంపట్నం పలు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండ్ల మధ్య డంపింగ్ యార్డు వద్దు

తహసీల్దార్ గౌతంకుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సురంగల్ గ్రామస్తులు

మొయినాబాద్, నవంబర్21: ఇండ్ల మధ్యలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయవద్దని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నారు. గురువారం తహసీల్దార్ గౌతంకుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలోని సర్వే నంబర్ 135కు ఆనుకుని కొత్తగా వెంకటేశ్వరకాలనీ ఉందని, ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని చెప్పారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామ పెద్దలు మల్లేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, అశోక్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, రాజు, దేవేందర్‌గౌడ్, అరవింద్‌గౌడ్, శ్రీకాంత్, రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీయాలి

కడ్తాల్, నవంబర్ 21: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి చెకుముకి పోటీలు దోహదపడతాయని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో జేవీవీ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన వరుణ్, హర్షవర్ధన్, శేష్ మాంత్, ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై స్కూల్ నుంచి వరణ్, ప్రణవి, లాస్య, మైసిగండి ఆశ్రమ పాఠశాలకు చెందిన ప్రవీణ్‌కుమార్, నవీన్, జగదీశ్ విజేతలుగా నిలిచారు. వీరు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ, హెచ్ఎం జంగయ్య, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్, మండల కార్యదర్శి శంకర్‌నాయక్, పీడీ భీముడు, ఉపాధ్యాయులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్: విజేతలతో ఎంఈవో సత్యనారాయణ, ఉపాధ్యాయులు

ఆమనగల్లు : ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న మండల విద్యాధికారి

ఆమనగల్లు : పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకు చెకుముకి పోటీలు దోహదపడుతాయని మండల విద్యాధికారి పాండు తెలిపారు. గురువారం ఆమనగల్లు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 8,9,10 వ తరగతి విద్యార్థులకు విద్యాశాఖ, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఇంగ్లిష్ మీడియం విభాగంలో అరబిందో హైస్కూల్ విద్యార్థులైన సాధియా, చరణ్, వంశీలు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలవగా తెలుగు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ బాలికల విద్యాలయం విద్యార్థులైన రోజా, సాధియా, ఆఫ్రా ప్రథమ స్థానంలో నిలిచి ఈ నెల 28న జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, చందర్, సీఆర్‌పీ కిషన్, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటినుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 21: మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులోని పల్లవి ఇంజినీరింగ్ కాలేజీలో శుక్ర, శనివారాల్లో ఏఐసీటీఈ, ఎంఐసీ, వద్వానీ ఫౌండేషన్ సంయుక్తంగా ఉపాధ్యాయులకు ఐడీఈ బూట్ క్యాంప్‌ను నిర్వహించనున్నారు. వికసిత భారత్ లక్ష్యంగా వినూత్న నైపుణ్యాలు, ఆలోచన శైలిని అభివృద్ధి చేసేందుకు, ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులను వివిధ రకాల ఆవిష్కరణలకు అంబాసిడర్లుగా తీర్చిదిద్దేలా టీచర్ల కోసం ఈ క్యాంపు ఏర్పాటుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా తరలివస్తున్న ఉపాధ్యాయులు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కాలేజీ చైర్మన్ మల్కా కొమరయ్య, ఐడీఈ బూట్ క్యాంపు ప్రతినిధులు నాగబీమలింగేశ్వర్‌రెడ్డి, నవీన్‌కుమార్, రామశేషగిరిరావు, ప్రియంవద, ప్రిన్సిపాల్ ఎంబీరాజు, సాయి హరీశ్ కోరారు.

బీఎస్పీ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా రమేశ్

పట్నం రమేష్‌కు నియామక పత్రం అందజేస్తున్న కృష్ణప్రసాద్

తుర్కయాంజాల్, నవంబర్ 21 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ బీఎస్పీ పార్టీ అధ్యక్షుడుగా పట్నం రమేష్ కురుమ నియమితులయ్యారు. బుధవారం రాత్రి నిర్వహించిన మున్సిపాలిటీ బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్నం రమేశ్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ అధ్యక్షుడు కృష్ణప్రసాద్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాములు, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహేందర్, కోశాధికారి మహేందర్, నాయకులు శ్యామ్, రమణ, రంజిత్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

చేవెళ్ల రూరల్, నవంబర్ 21 : పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధి ఆలూర్, దామరగిద్ద గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పత్తి పంటను తక్కువ ధరకు దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, ముడిమ్యాల్, చేవెళ్ల ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు గోనె ప్రతాప్‌రెడ్డి, దేవర వెంకట్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేందర్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

షాబాద్ మండలం సర్దార్‌నగర్ మార్కెట్‌లో

షాబాద్ : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, రంగారెడ్డిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పెట్టి మోసపోకుండా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దామరగిద్ద గ్రామంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

స్వయం సహాయక సంఘాల పని తీరు భేష్

ఎన్కేపల్లి గ్రామంలో సమావేశమైన ఒడిశా రాష్ట్రం అధికారులు

మొయినాబాద్, నవంబర్ 21 : స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరి బ్యాంకుల్లో రుణాలు తీసుకుని స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకుని ఆర్థికంగా ఎదుగుతున్నామని సంఘం సభ్యులు పేర్కొన్నారు. గురువారం ఒడిశా రాష్ట్రానికి చెందిన గ్రూప్-1 అధికారుల బృందం మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని స్నేహ పొదుపు సంఘం సభ్యులతో సమావేశం అయ్యారు. సంఘంలో ఎంత మంది ఉన్నారని, ఎప్పుడెప్పుడు సమావేశాలు నిర్వహించుకుంటారు. ఎలాంటి అంశాలపై చర్చించుకుంటున్నారు అని తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘంలో చేరిన తరువాత వ్యాపారాల కోసం ఒక్కో సంఘానికి సుమారుగా రూ.20 లక్షలు తీసుకుంటున్నామని, మొత్తం 39 సంఘాలకు బ్యాంకు ద్వారా రూ.3.26 కోట్లు అప్పు తీసుకున్నామని తెలిపారు. దీంతో వివిధ రకాల వ్యాపారాలను ఏర్పాటు చేసుకుని ఆదాయం పొందుతున్నామని ఒడిశా బృందానికి వివరించారు. సంఘాల పని తీరు బాగా ఉందని కితాబు ఇచ్చారు. సమావేశంలో టీజీ ఐఆర్‌డీ అనీల్‌కుమార్, ఎంపీడీవో సంధ్య, ఏపీఎం రవీందర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, సీసీ రమేశ్, గ్రామ సంఘం అధ్యక్షురాలు సంధ్య, వీవోఏ స్రవంతి, అర్చన, సంతోష, మంజూల పాల్గొన్నారు.

సమావేశమైన ఒడిశా అధికారులు బృందం

మున్సిపల్ అభివృద్ధికి కృషి

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ జయశ్రీ

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 21: మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు చైర్‌పర్సన్ జయశ్రీ అన్నారు. 4వ వార్డు పరిధి పెద్దఅంబర్‌పేటలోని సాయినగర్‌కాలనీలో రూ.28.5 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు, విఘ్నేశ్వర, వీపీఆర్‌నగర్ కాలనీల్లో రూ.5 లక్షలతో చేపడుతున్న ఆర్చుల నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ.. అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, డీఈలు సుమంత్, శివానంద్, నాయకులు రాజు, సుధాకర్‌రెడ్డి, మహేశ్, మధుసూదన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, చందూలాల్, మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాంరెడ్డి, నరసింహగౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆమనగల్లు, నవంబర్ 21: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినం (ఈ నెల 23) పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాంతి సాంకేతిక విప్లవం ప్రజల జీవనోపాధిని ఎలా ప్రభావితం చేస్తుంది అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాధికారి పగిడిపాల పాండు, ఫౌండేషన్ సభ్యులు కొప్పు బాలరాజు, కొప్పు మహేశ్, గిరి, అయోధ్య, శ్రీకాంత్, ఉన్నారు.

వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బారికేడ్లను ప్రారంభిస్తున్న ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 21: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఎల్బీనగర్-1 ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ది గోల్డెన్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సహకారంతో మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం జీపీఆర్ కాలనీ వెళ్లే మార్గంలో ఏర్పాటుచేసిన రెండు బారికేడ్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అతివేగం ప్రాణాల మీదకు వస్తుందని, రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాల్లో విషాదం నెలకొంటున్నదని చెప్పారు. నిదానమనే ప్రదానమనే మాటలను నమ్మాలని, ఇతరులకు ఇబ్బందులు కలిగించొద్దని కోరారు. కార్యక్రమంలో ది గోల్డెన్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఫౌండర్, ఎండీ శ్రీనివాస్, వైస్ చైర్మన్ జీపీ లక్ష్మీనారాయణ, నాయకులు, వివిధ కాలనీల ప్రతినిధులు గోవర్ధన్‌గౌడ్, జంగయ్య, భాస్కరాచారి, విజయ్, వంశీ, రవి, వెంకటరమణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం

ఆమనగల్లు, నవంబర్ 21: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం మూడవ రోజూ కొనసాగింది. 640 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 290 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. 36 మందిని ఐవోల్ ఆపరేషన్‌కు ఎంపిక చేసినట్లు జరిగిందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, మల్లయ్య, మల్లేశ్‌నాయక్, రమేశ్‌గౌడ్, కొండల్ యాదవ్, రమేశ్‌నాయక్, కొండల్‌రెడ్డి, రఘు, యాదయ్య, శేఖర్, శ్రీపతి, రవి యాదవ్, అభినవ్, శ్రీను, మహేశ్, మల్లేశ్‌నాయక్, కల్యాణ్, భాస్కర్ ఉన్నారు.

హమాలీ సంఘం ఎన్నిక

ఆమనగల్లు, నవంబర్ 21: ఆమనగల్లు మండల హమాలీ సంఘాన్ని గురువారం సీఐటీయూ ఏరియా ఆమనగల్లు కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శత్రూనాయక్, ప్రధాన కార్యదర్శిగా రాములు కమిటీ సభ్యులుగా వీరయ్య, లింగయ్య, ముత్యాలు, రాములు, కృష్ణ, లక్ష్మణ్, సీత్యా, పెంటయ్యలను ఎన్నుకున్నారు.

స్థానికులకు ఇబ్బందులు కలిగించొద్దు

కడ్తాల్, నవంబర్ 21: మండల కేంద్రంలోని ఓ చర్చిలో డీజే సౌండ్స్‌ను ఎక్కువగా పెట్టి ఇరుగుపొరుగువారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. గురువారం కడ్తాల్ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్‌కు ఎస్సీ పరిరక్షణ సమితి, బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్సీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహ, బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాయిలాల్‌నాయక్, నాయకులు రవీందర్‌రెడ్డి, మహేశ్, కుమార్, శ్రీను, జగన్ ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈవో పురందాస్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

చేవెళ్ల రూరల్, నవంబర్ 21 : విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మండల విద్యాధికారి పురందాస్ అన్నారు. గురువారం చేవెళ్లలోని జడ్పీ హెచ్ఎస్ బాయ్స్ స్కూల్, ఊరెళ్ల జడ్పీహెచ్ఎస్‌లో వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇలియాజ్, శ్రీనివాస్, వెల్‌స్పన్ ఫౌండేషన్ మేనేజర్ భద్రయ్య, కెరీర్ గైడెన్స్ శిక్షకులు మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలి

కడ్తాల్, నవంబర్ 21: తలకొండపల్లి మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న గట్టుఇప్పలపల్లిని గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం కొనసాగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో మండల సాధనకై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ శరత్ చంద్ర, సంయుక్త కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, నాయకులు కుమార్, శివయ్య, శ్రీను, రవి, బాలయ్య, జంగయ్య, చంద్రయ్య, రాజు, నర్సింహ, వెంకటయ్య, కృష్ణయ్య, మల్లయ్య, మోశయ్య, విజయ్, నారయ్య, ఈదమయ్య పాల్గొన్నారు.

నిరాహార దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మాడ్గుల, నవంబర్21: మండలంలోని అన్నెబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన దార మల్లయ్య (55) గురువారం పోలీస్ ఉద్యోగం సాధించిన కొడుకును చింతపల్లి మండలం కుర్మేడ్ గేట్ వద్ద తన ద్విచక్ర వాహనంపై దించి తిరిగి గ్రామానికి వస్తుండగా అన్నెబోయిన్‌పల్లి గేట్ వద్ద కురాగానే గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో మల్లయ్యకు కాలు విరిగి, తల భాగానికి బలంగా గాయం కావడంతో 108లో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలిచినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న గూడూరు మత్స్యకారులు

కొత్తూరు, నవంబర్ 21: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని మండల పరిధిలోని గూడూరు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు మత్స్య సహకార సంఘం సభ్యుడు సురేశ్ మత్స్య సహకార ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ మత్స్యకారుల కోసం కొత్త పథకాలు తేవాలన్నారు. కార్యక్రమంలో నారాయణ, చంద్రయ్య, నర్సింహులు, శ్రీశైలం, చంద్రయ్య, నారాయణ, భిక్షపతి, గోపాల్, శేఖర్, కృష్ణ, లోకేశ్, మహేశ్, శివరాజ్, జగన్, కుమార్ పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులో గురువారం మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ మత్స్యశాఖ సభ్యులంతా కలిసి ముదిరాజ్‌ల జెండాను ఆవిష్కరించారు. ముదిరాజ్‌లకు మరింత ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. నాణ్యమైన చేప పిల్లలను అందించి ఆదుకోవాలని విన్నవించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యాదగిరి, సంఘం ప్రతినిధులు యాదగిరి, లక్ష్మణ్, రాము, శ్రీరాములు, జగన్, రామచందర్, మల్లేశ్, రాజు, రాములు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కడ్తాల్, నవంబర్ 21: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు జంగయ్య అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో సత్యనారాయణకు టీఎస్ యూటీఎఫ్ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ వేసవిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంబంధిత సెలవులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులు రోజు వారి లక్ష్యాలు నిర్దేశించి ఒత్తిడి తీసుకురావద్దని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో సంఘం నాయకులు మల్లయ్య, విజయ్‌కుమార్, నరసింహమూర్తి ఉన్నారు.

ఏంఈవో సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు జంగయ్య, సభ్యులు

డ్రైనేజీ లైన్ పొడిగింపుపై కమిషనర్‌కు వినతి

కమిషనర్ అమరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

తుర్కయాంజాల్, నవంబర్ 21 : అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ సైజ్‌ను పెంచి తొర్రూర్ రోడ్డు వరకు పొడిగించాలని కోరుతూ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ సీపీఎం నాయకులు గురువారం మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌